# నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్
# అకాడమిక్ విభాగము
# తెలుగు
# (205)
# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్స్

మార్కులు: 20

సూచన :- 1. మీ కివ్వబడిన Self Learning Material నుండి ఒక్క TMAను 20 మార్కులకు ఇవ్వనైనది.

ఈ అసైన్ మెంట్ (నియోజనం)లోని ప్రశ్నలు మీ వినియోగసామర్థ్యం (Application) మరియు నైపుణ్యం (Skills) పై ఆధారపడియున్నది.

2. ఇవ్వబడిన సూచనలననుసరించి TMAను పూర్తిచేయాలి.

I. లఘు ప్రశ్నలు (Short Questions) సూచనః

- ఈ విభాగంలో 1, 2 మరియు 3 మూడు ప్రశ్నలకు లఘు సమాధానాలు వ్రాయవలసి ఉంటుంది.

- ప్రతి ప్రశ్నలో 2 ప్రశ్నలు ఇవ్వబడినాయి. ప్రతి ప్రశ్న నుండి ఒక్కటి ఎంపిక చేసుకుని అంటే 6 ప్రశ్నల నుంచి 3 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

- ప్రశ్నకు 2 మార్కులు మొత్తం మార్కులు –1Q - 2<br>2Q - 2<br>3Q - 2 } 6 మార్కులు

- అభ్యాసకులు సమాధానాన్ని 40 – 60 - పదాలలో రాయాలి.

Q1:

దేశభక్తి : గేయంతో గురజాడ గారు శ్రమైక జీవన సౌందర్యాన్ని వివరించారు. రాయప్రోలు సుబ్బారావు గారు జాతీయతాభావాన్ని ప్రస్ఫుటించారు. దేశభక్తి గేయాన్ని వ్రాస్తూ, ఈ భావాలను గురజాడ, రాయప్రోలు, తమ తమ గేయంలో ఎలా చెప్పారో మీ మాటల్లో విసదీకరించండి.

[3. దేశభక్తి]

లేక

Q1: తుల్యభాగజనన వివరణలో శ్రీనాధుని వర్ణనా వైచిత్రిని పద్యసహితంగా వివరించిండి. ఈ పద్యపాఠంలోని నాలుగు సంధులు, సమాసాలను గురించి రాయండి

[22. తుల్యభాగజననం]

Q2: “శిల్పకళ భారతదేశమునందలి ప్రాచీన కాలమునందేయారంభమయ్యెను” అంటు వ్యాసకర్త వివరించింన పలు అంశాలను మీ మాటల్లో వివరించండి.

[10.లలితకళలు]

Q2: “చిలకమర్తి లక్ష్మీనరసింహం” గారు ఎన్నికల భాగోతం ఏకాంకికలో ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ లబ్ధికోసం ఓటర్లను ఎలా మాయ చేస్తారో - అన్న అంశాన్ని వివరించండి. ఈనాటి సమాజంలో ఎన్నికల సమయంలో మీరు చూసిన మోసాలను తెలపండి.

[23 ఎన్నికల భాగోతం]

Q3: విజయనగర సామ్రాజ్యవైభవాన్ని, ప్రజల జీవన స్థితిగతులను సంగీత సాహిత్య అభిమానాన్ని వివరించండి.

[17 విజయనగర సామ్రాజ్యం]

లేక

“గిరిజనుల వేషధారణ” సంస్కృతి భిన్నమైనది - విశదీకరించండి.

[15 గిరిజనుల – సంస్కృతి]

II. దీర్ఘ ప్రశ్నలు: (Long Questions)

- ఈ విభాగంలో 4, 5 రెండు దీర్ఘ ప్రశ్నలు ఇవ్వబడినాయి.

- ప్రతి ప్రశ్నకు రెండు ప్రశ్నలు ఇవ్వబడినాయి. వాటి నుంచి ఒక్కటి ఎంపిక చేసుకుని మొత్తం రెండు ప్రశ్నలకు సమాధానము రాయాలి.
- ప్రశ్నకు 4 మార్కుల చొప్పున రెండు ప్రశ్నలకు 4 + 4 = 8 మార్కులు
- అభ్యాసకులు 100 - 150 పదాలలో జవాబు రాయాలి.

---------------------------------------------------

4Q: "నీవేమైనా చేయగలవు" గేయంలో బోయభీమన్న గారు నీవే కర్తవు.... అంటూ మనస్సును గెలవాలని స్పష్టం చేశారు. వారు చెప్పిన హితబోధ, కర్తవ్యపాలనను "తెలియజేస్తూ నీవు ఏమైనా చేయగలనని" భావిస్తున్నావా మీ మాటల్లో తెలియజేయండి. ఏ గేయంలో ఎలా స్పందింపచేసిందో రాయండి.

[5.నీవేమైనా చేయగలవు]

లేకు

"పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత" - ఈ అంశాన్ని సమర్థిస్తూ మనమేం చేయాలో విశ్లేషించండి. కొన్ని నినాదాలను రాస్తూ, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరించిండి.

[21. పర్యావరణ పరిరక్షణ]

5Q: సమాచార సాంకేతిక రంగంలోని ముఖ్యాంశాలను, ప్రయోజనాలను విశ్లేషిస్తూ, ఈ నాటి వరకు మనం ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక శాస్త్ర రంగాల ప్రగతిని తెలపండి.

[25. సమాచార సాంకేతిక విజ్ఞానం]

"బాపూజీ" జన్మించిన కారణంగా భారతేదశానికి గొప్పగౌరవం కలిగింది." అంటూ గుఱం జాషువాకవి గాంధీజీ స్వాతంత్ర్య సమరాన్ని నాయకత్వాన్ని ఎలా వివరించారో "బాపూజీ" పాఠం ఆధారంగా రాయండి.

[11. బాపూజీ]

III. ప్రాజెక్టుపని:

- ఇవ్వబడిన రెండు ప్రాజెక్టుల్లో ఒక్కదాన్ని ఎంపిక చేసుకుని పూర్తిచేయండి.
- ఈ ప్రాజెక్టుకు 6 మార్కులు. అభ్యాసకులు 500 పదాల్లో సమాధానం రాయాలి.

---------------------------------------------------

6Q.: మీ పాఠాల ఆధారంగా ప్రశస్తి పొందిన 5గురు కవులు / కవయిత్రుల పరిచయం చేయండి. వారి సాహిత్యంలో మీకు నచ్చిన అంశాలను ఉదహరించండి. రేపటి తరాల ఆ అంశాల ఆధారంగా ఏం నేర్చుకోవచ్చునో సందేశాత్మకంగా రాయండి.

లేక

"ఆనందానికి, ఆరోగ్యానికి – సంఘజీవనానికి – క్రీడలకు అవినాభావ సంబంధం ఉంది. బహువ్యాప్తి చెందిన క్రీడలుగా ఫుట్ బాల్, క్రికెట్ లాంటివి పౌర క్రీడలుగా పేరొందినాయి. క్రీడాకారులను, వాటి నిబంధనలు అందరం తెలుసుకోవలసిన అవసరం ఉంది". క్రీడా రకాలను, వాటి సంబంధిత వస్తువులను ఆ ఆటల్లో ప్రశస్తి పొందిన కొందరి పేర్లను సేకరించి రాయండి. నీ కిష్టమైన ఒక ఆటను వివరించండి.

---------***--------

# నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్

## గణిత శాస్త్రము

## (211)

## ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

సమయం : 2 $^{1/2}$ గంటలు  మొత్తం మార్కులు :  20

సూచన : 1.అన్ని ప్రశ్నలకు సమాధాములు వ్రాయవలెను.

2. ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు, ప్రశ్న ప్రక్కనే ఇవ్వబడినవి

3. జవాబు పత్రం మొదటి పేజీలో మీ పేరు, ప్రవేశ సంశ్య అధ్యయన కేంద్రం మరియు విషయం (సబ్జెక్ట్) వ్రాయండి

1. ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి.  2 మార్కులు

(ఎ) లేహ్ పట్టణంలో ఉష్ణోగ్రత సున్నాకు 9 $^{O}$C తక్కువ. అమృత్ సర్ పట్టణంలో ఉష్ణోగ్రత సున్నాకు 1$^{O}$C ఎక్కువ. అదేసమయంలో మౌంట్ అబూ వద్ద ఉష్ణోగ్రత √2$^{O}$C ఈ ప్రదేశములలోని ఉష్ణోగ్రతలను సంఖ్యా రేఖ మీద సూచించుము.

(పాఠం - 1)

(బి) 44 సెం.మీ. x 18 సెం.మీ. కొలతలు గల దీర్ఘ చతురస్రాకారం పేపరును పొడవు అంచు ఆధారంగా మడచగా ఏర్పడిన స్థూపం ఘనపరిమాణంను కనుగోనుము

(పాఠం - 21)

2. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి.  2 మార్కులు

(ఎ) చతుర్భుజం PQRS లో కర్ణాలు ఒక దానికొకటి సమద్విఖండన చేసుకొంటాయి. ∟P = 40$^{O}$ అయిన LQ ని కనుగొనుము

(పాఠం - 13)

(బి) 3x +y-9 = 0 అను రేఖ, (1, 3) మరియు (2, 7) అనే బిందువులను కలుపు రేఖా ఖండమును ఏ నిష్పత్తిలో విభజించును.

(పాఠం-19)

3. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి ?  2 మార్కులు

(ఎ) ఒక దీర్ఘ చతురస్రం పొడవు, వెడల్పుకు రెండు రెట్లు కంటే 12 మీ ఎక్కువ పొడవు, ఆ దీర్ఘ చతురస్ర వైశాల్యం 320 చ. మీ. పొడవు వెడల్పులు కనుగొనుటకు సమీకరణం వ్రాయుము. మరియు పొడవు, వెడల్పులను కనుగొనుము.

(పాఠం-6)


(బి) క్రింద చూపిన పటంలో వలె ఒక పార్కులో రెండు దీర్ఘ చతురస్రాకారపు బాటలు కలవు. బాట వైశాల్యం కనుగొనుము.

వివరములు ఇట్లు ఇచ్చెను.

AB = CD = 100 మీ

AD = BC = 70 మీ

HE = SR = 5 మీ




4. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి (4 మార్కులు)

(ఎ) కమల అనే ఆమె ఒక వ్యాపారంలో 8000 రూపాయలు నిల్వ (Deposit) చేసెను. దానికి ఆమెకు 5 శాతం (P.A.) వడ్డీ రేటుతో సంవత్సరానికి ఒకసారి వడ్డీ తిరుగుకట్టడి పద్ధతిన చక్రవడ్డీ ప్రకారం చెల్లించబడును. అయిన.

(i) రెండవ సంవత్సరం చివరన ఆమెకు ఎంత చెల్లించవలయును.

(ii) మూడవ సంవత్సరమునకు ఎంత వడ్డీ చెల్లించవలయును.

(పాఠం- 8 మరియు 9)

(బి) ఒక త్రిభుజంలో ఒక కోణ సమద్విఖండన రేఖ ఎదుటి భుజాన్ని సమద్విఖండన చేసిన; - ఆ త్రిభుజం సమద్విబాహు త్రిభుజం అని నిరూపించుము. (పాఠం-14)

5. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము. (4 మార్కులు)

(ఎ) ఒక అంక శ్రేఢిలో 6వ పదమునకు 6 రెట్లు, 9వ పదమునకు 9 రెట్లకు సమానం అయినచో, 15వ పదం సున్నా అని చూపుము. (పాఠం-7)

(బి) ఒక తలములో రెండు స్థంభములు గలవు. ఒక స్థంభం పాదం నుంచి, 30 మీటర్లు ఎత్తు గల స్థంభము శిఖరాగ్రము 60° - ల ఊర్ధ్వ కోణంతో చూచెను. మరియు మొదటి స్థంభము పాదం నుంచి రెండవ స్థంభం శిఖరం పైకొన 30° డిగ్రీల ఊర్ధ్వ కోణంలో చూచెను. అయిన రెండు స్థంభంల మధ్య దూరమును, ఇంకొక స్థంభం ఎత్తును కనుగొనుము.

(పాఠము – 23)

6. ఈ క్రింద ఇచ్చిన ప్రాజెక్టులలో నుంచి ఏదో ఒక ప్రాజెక్టు తయారు చేయుము.

(6 మార్కులు)

(ఎ) మీ గ్రామం / మీ ప్రాంతంలోని, కమీసం 50 కుటుంబాలలో వారి యొక్క కుటుంబ జనాభా మరియు వారి కుటుంబ ఆధాయంల గురించి సర్వే నిర్వహించుము.

(i) సేకరించిన సమాచారం నుంచి కుటుంబ సభ్యుల సంఖ్య వాటి పౌనఃపున్యములను - పౌనఃపున్యపట్టిక రూపంలో చూపుము.

(ii) సగటు కుటుంబ పరిమాణంను గుణించుము. ఎన్ని కుటుంబాలు, సగటు కుటుంబ పరిమాణం కన్నా ఎక్కువ ఉన్నాయి?

(iii) చాలా ఎక్కువ సంపాదించుచున్న 10 కుటుంబాల ఆదాయమును బార్ గ్రాఫ్లో చూపించుము.

(పాఠం -24 మరియి 25)

(బి) ఈ సంవత్సరంలో జరగబోవు ఒక క్రికెట్ ఆటను పరిశీలించుము. ఈ రెండు టీమ్ (TEAM) ల యొక్క ఆట తీరును పోల్చుతూ ఈ క్రింది విషయాల మీద ఒక ప్రాజెక్టు రిపోర్టును (Project Report) తయారు చేయండి.

(i) వ్యక్తిగత స్కోరుల వివరములు
(ii) టీమ్ ల వారిగా సరాసరి స్కోరు
(iii) బ్యాటింగ్ చేసిన ఆటగాళ్ళ వ్యక్తిగత పరుగుల రేటు
(iv) బౌలింగ్ చేసిన ఆటగాళ్ళ వ్యక్తిగత పరుగుల రేటు
(v) గెలిచిన టీమ్ లో ఎక్కువ స్కోరు చేసిన 5 గురి బ్యాటింగ్ స్కోరును బార్ గ్రాఫ్ గా (BAR GRAPH) గీయుము.

(పాఠం - 24 మరియు 25)

# శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞానాలు

# (212)

# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

గరిష్ఠ మార్కులుః 20

గమనికః 1. అన్ని ప్రశ్నలు తప్పనిసరి ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు ప్రశ్న ప్రక్కన ఇవ్వబడ్డాయి.

2. జవాబు పత్రాల మొదటి పేజీలో మీ పేరు, నమోదు సంఖ్య, AI పేరు మరియు విషయం రాయండి.

1) ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలలో ఒకటిని మాత్రమే (40 - 60) పదములలో జవాబు వ్రాయండి. 2 మార్కులు

ఎ) మీరా దృష్ఠ మాంద్యము కలదు. ఆమె తన తల్లి సంభాషణ వింటున్నది. ఆ మాటలు విన్న ఆమె అది 1) మగ గొంతు మాటలు 2) ఆ వ్యక్తి ఆమె మేనమామ అని గుర్తించింది. ఆమె స్వరాన్ని గుర్తించే శబ్దాల లక్షణాలను పేరు వ్రాయండి.

(పాఠం 18 చూడండి)

బి) రామ్ అధిక జ్వరముతో ఉన్నాడు. అతని తల్లి సెల్సియస్ ధర్మామీటర్ ఉపయోగించి శరీర ఉష్ణోగ్రత 39° డిగ్రీల C కొలిచినది ఆమె వైద్యుని క్లినిక్ కు బయలుదేరే ముందు ఫారెన్ వాట్ స్కేల్ పై విలువను తెలుసుకోవాలనుకుంటుంది. ఫారెన్ హిట్ స్కేల్ పై ఉష్ణోగ్రతను మార్చడానికి ఆమెకు సహాయపడండి.

(పాఠం 14 చూడండి)

2) ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలలో ఒకటిని మాత్రమే (40-60) పదములలో జవాబు వ్రాయండి 2 మార్కులు

(పాఠం 6 చూడండి)

ఎ) ఒక మూలకం ‘x’ సంయోజకత $3^+$ కలదు.

i) ఫాస్ఫేట్ ఫార్ములాను వ్రాయండి

ii) కార్బోనెట్ ఫార్ములాను వ్రాయండి

iii) నైట్రెట్ ఫార్ములాను వ్రాయండి

iv) బోరేట్ ఫార్ములాను వ్రాయండి

బి) i)0.5 మోల్ నీటిలో అణువులను తెల్పండి?

ii) సోడియం కార్బోనెట్ హైడ్రేట్ ($Na_2Co_3$-$10H_2O$) ఫార్ములా యొక్క ద్రవ్యరాశి ఎంత?

3. క్రింది వాటిలో ఒక ప్రశ్నకు మాత్రమే (40-60) పదములలో జవాబు వ్రాయండి.

2 మార్కులు

ఎ. మానవునిలో ఊపిరితిత్తులు శ్వాస క్రియను, గ్రంథులు స్రావకాలను, కాలేయము పోషకాల ఉత్పత్తికి మరియు రక్తము పోషకాలను సరఫరా చేస్తాయి. అదే రకంగా కణములోని ఏఏ కణాంగాలు పై విధులను నిర్వహిస్తాయి.

(పాఠం 21 చూడండి)

బి. పర్యావరణ వ్యవస్థలో శక్తి మరియు పోషకాల ప్రవాహాన్ని వివరించే ఆహార గొలుసును నిర్మించండి.

(పాఠం 29 చూడండి)

4. క్రింది వానిలో ఒకటికి మాత్రమే 100-150 పదములలో జవాబు వ్రాయండి.

4 మార్కులు

ఎ. ఒక వస్తువు ద్రవ్యరాశి 25 కి.లో. భూమి పైన దాని బురువు న్యూటన్ లలో ఎంత? భూమి కంటే రెండింతలు అధిక ద్రవ్యరాసి గల మరియు భూమి వ్యాసార్ధములలో సగం గల గ్రహము పైన ఆ వస్తువు బరువు ఎంత?

(భూమి $g = 10ms^{-2}$) (పాఠం - 14 చూడండి)

బి. నీవు పాఠశాల ప్రయోగశాల నుంచి సంగ్రహించిన రసాయనాలు

i) Nacl ii) $CCL_4$ iii) $I_2$ iv) నాప్తలిన్ v) $Mgcl_2$ 6) HCL 7) $C_2H_5OH$

క్రింది వాటికి సమాధానము వ్రాయండి.

(పాఠం - 14 చూడండి)

i) ఆయానిక బంధము ఏ రకంగా ఏర్పడినది?

ii) పైన పేర్కొన్న రసాయనాలలో ఆయానిక్ మరియు కోవాలంట్ సమ్మేళనాలను వర్గీకరించండి

iii) పైన పేర్కొన్న రసాయనాలు నీటిలో కరుగునని తెల్పండి?

iv) Nacl మరియు నాఫ్తలిన్ లలో ఏది ఏక్కువగా ద్రవీభవన ఉష్ణోగ్రత కలదు.

v) Nacl (ఘన) ఉత్తమ విద్యుత్ వాహకమా (లేదా) కాదా?

vi) పైన పేర్కొన్న రసాయన పదార్థములను ఘణ పదార్థములు మరియు ద్రవ పదార్థములుగా వర్గీకరించండి?

5. క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు 100- 150 పదములలో వ్రాయండి. 6మార్కులు

ఎ. జంతువులలో మూడు రకాల కండర కణజాలాలు కలవు. రేఖాంత కండర కణజాలాలు భుజములలో కలవు, ఆరేఖాంత కండర కణజాలాలు జీర్ణాశయము గోడలలో కలవు, మరియు హృదయ కండర కణజాలాలు హృదయంలో కలవు. పైన పేర్కొన్న కండర కణజాలాలు లక్షణాలను వాటి ఉనికిని సరియైనవా తెల్పండి?

(పాఠం - 7 చూడండి)

బి. గ్లోబల్ వార్మింగ్ క్రింద ఇవ్వబడినవి ఎలా దోహదం చేస్తాయి!

i) పశువులను మేయుట

ii) అధిక జనాభాగల నగరాలు

iii) కర్మాగారాలు

iv) వ్యర్థాలను కాల్చివేయుట

6) క్రింద ఇవ్వబడిన వాటిలో ఏదైనా ఒక ప్రాజెక్టును సిద్ధం చేయండి 6 మార్కులు

ఎ. క్రింది వాటికి సమాధానాలు వ్రాయండి.

i) నూతన కరోనావైరస్ అనగా వ్రాయండి.

ii) నూతన కరోనా వైరస్ వ్యాధి లక్షణాలు తెల్పండి?

iii) కుటుంబంలో ఎవరైనా కోవిడ్-19 తో అనారోగ్యానికి గురైతే మనం ఏమి చేయాలి?

iv) వ్యాధి సంక్రమణ నివారణ పద్ధతులను ఎందుకు పాటించాలి?

v) నీవు వ్యాధి సంక్రమణ ప్రమాదము నుంచి ఏ రకంగా జాగ్రత్తలు తీసుకుంటావు?

బి. వివిధ ఆకారాలలో ఉన్న అయస్కాంతములను తీసుకోండి. దండ అయస్కాంతము, గుర్రపుడెక్క అయస్కాంతము, డిస్క్ అయస్కాంతము. దండ అయస్కాంతమును ఒక పలుచని గాజు ఫలకము క్రింద అమర్చి ఆ గాజు ఫలకము పైన కొంత ఇనుమురజను చల్లి నిరంతరంగా కదిలించండి. నీవు వాటి కదలికలను గమనించి ఇనుమురజను విదమును తెల్పండి. నీ మొబైల్ తో చిత్రీకరించి 10 - 12 పదములలో వ్రాయండి.

అదే విధంగా గుర్రమునాడా అయస్కాంతము మరియు డిస్క్ అయస్కాంతముతో ప్రయోగము గురించి తెల్పండి!

i) ఏ ప్రాంతంలో అయస్కాంత రేఖలు రద్దీగా ఉంటాయి?

ii) ఏ బిందువు వద్ద అయస్కాంత బలరేఖలు కలవు?

iii) అన్ని అయస్కాంతాలలో అయస్కాంత బలరేఖలు వేరుగా ఉన్నాయా లేదా ఒకే రకంగా ఉన్నాయా?

iv)కొన్ని అయస్కాంత బలరేఖలను పరిశీలించి సరైన సూచనలివ్వండి?

# సాంఘిక శాస్త్రము
# 213
# ట్యూటర్ మార్క్కడ్ అసైన్ మెంట్ (2021 - 22)

మార్క్కులు: 20

సూచన:

(i) అన్ని ప్రశ్నలకు జవాబులు అని వార్యము ప్రతి ప్రశ్నచివర కేటాయించబడిన మార్క్కులు ఇవ్వబడినాయి.

(ii) మీ పేరు, ఎన్ రోల్ మెంటు నెంబరు రాయండి. AI పేరు మరియు సబ్జెక్టులను జవాబు పత్రము మొదటి పేజీలో రాయండి.

1. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు 40-60 పదాలలో రాయండి.

2 మార్క్కులు

(i) మహావీరుడు తెల్పిన ఏవైనా రెండు మూల సిద్ధాంతాలను తెల్పండి. నిత్యజీవితంలో ఎలా ఉపయోగిస్తారు?

(ii) భూగోళ విజ్ఞానము లేకుండా చరిత్ర, పూరాతత్వశాస్త్రము అధ్యయనం అసంపూర్తిగా ఉంటుంది. చర్చించండి.

2. దిగువ ఇవ్వబడిన ప్రశ్నలలో ఒక దానికి 40 - 60 పదాలలో జవాబు రాయండి.

2 మార్క్కులు

(a) భారత దేశం భౌతిక వైవిధ్యంగలది ఉత్తర భారతదేశంలో గల ఒక రాష్ట్రాన్ని ఎంచుకొని దానిని దక్షిణ భారతదేశంలోని ఏదైనా ఒక రాష్ట్రమును భౌతిక లక్షణాల విషయంలో పోల్చుము.

(b) ఇతర రాష్ట్రాలతో పోలిస్తే, రాజస్థాన్ లో వర్షపాతం తక్కువ ఒకవేళ అన్ని రాష్ట్రాల కంటే రాజస్థాన్ లో అధిక వర్షపారం వస్తే, రాజస్థాన్ లో ఎలాంటి పరిస్థితి ఉంటుంది?

3. దిగువన ఇవ్వబడిన ప్రశ్నలలో ఏదో ఒకదానికి 40 -60 పదాలలో జవాబు రాయండి.

2 మార్క్కులు

(a) భారత దేశంలో స్వేచ్ఛ మరియు స్వతంత్రమైన ఎన్నికలు జరుగుటటు అవసరమగు ఏవైనా రెండు ఎన్నికల సంస్కరణలను తెల్పండి.

(b) స్థానిక పరిపాలనలో స్త్రీ రిజర్వేషన్ వల్ల కలిగే ఏవైనా ముఖ్యమైన పరిణామాలను / ప్రభావాలను తెల్పండి.

4. దిగువన ఇవ్వబడిన ప్రశ్నలలో ఏదో ఒకదానికి జవాబు 100 -150 పదాలలో జవాబు రాయండి.

4 మార్కులు

(a) చైనా నాగరికత వికాసములో చిన్ మరియు హాన్ రాజుల పరిపాలన ముఖ్యమైనది. చిన్ మరియు హాన్ రాజుల వల్ల ప్రభావితమైన ఏవైనా రెండు లక్షణాలను తెల్పుము.

(b) మీ ప్రాంతములోని భూభౌతిక లక్షణాలు అక్కడి జనాభా వితరణ మరియు జన సాంద్రతపై ఏరకంగా ప్రభావం చూపాయో వివరించిండి.

5. ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి 100 -150 పదాలలో జవాబు రాయండి.

4 మార్కులు

(a) ఏఏ సంస్థలు ప్రముఖంగా జనాభిప్రాయాన్ని రూపొందిస్తాయి.

(b) జాతీయ సమైక్యతను పెంపొందించే వివిధ రకాలైన కారకాలను వివరించండి.

6. దిగువన ఇవ్వబడిన ప్రాజెక్టు పనులలో ఏదైనా ఒకదానిని తయారు చేయండి.

6 మార్కులు

(a) మీ ఇరుగు పొరుగున గల ఏవైనా 5 కుటుంబాల యొక్క మూడు తరాల వృత్తి మరియు విద్యాస్థాయిల యొక్క వివరాలు సేకరించి, దిగువనీయబడిన పట్టికలో జతపర్చండి.

| Generation<br>తరము | | విద్య యొక్క స్థాయి | వృత్తి |
|---|---|---|---|
| మొదటి | తాత | | |
| | అవ్వ | | |
| | | | |
| రెండవ | తండ్రి | | |
| | తల్లి | | |
| మూడవ | సంతానం : 1 | | |
| | సంతానం : 2 | | |
| | | | |

పైన తెల్పిన వివరాల ఆధారంగా విద్య, విద్యా వికాసము, విద్యావికాసము వల్ల వృత్తులలో మార్పులు విషయాలపై కొంత సమాచారాన్ని తెల్పండి.

లేదా

ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయండి. 73వ రాజ్యాంగ సవరణ చట్టం1992 - గ్రామీణ ప్రాంతాల కొరకు, 74వ రాజ్యాంగ సవరణ చట్టం పట్టణ ప్రాంత ప్రజల కొరకు ఏవిధంగా భారత దేశంలో మార్పులు తెచ్చింది. వీటి ఆధారంగా దిగువన ఇవ్వబడిన విషయాలను వివరించండి.

(i) రాజకీయాలలో స్త్రీల ప్రాతినిధ్యం పై ప్రభావం

(ii) ఎస్.సి.లు మరియు ఎస్.టి.ల ప్రాతినిధ్యంపై ప్రభావం

# అర్థ శాస్త్రము
# 214
# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

గమనిక:
i) అన్ని ప్రశ్నలు తప్పనిసరి ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు ప్రక్కన ఒకే ప్రదేశంలో ఇవ్వబడినవి.
ii) మీ యొక్క నమోదు చేసుకొన్న నంబరు, పేరు, విషయం మొదటి పేజీలో పై భాగములో వ్రాయము.

1) ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

ఎ) అర్థశాస్త్రము విస్తారమైన పాఠ్యాంశము కాబట్టి స్పష్టమైన నిర్వచనం ఇవ్వడం కష్టము.
అర్థశాస్త్రమును శ్రేయస్సు మరియు సంపదలకు చెందిన శాస్త్రముగా నిర్వహించుము.

(పాఠం-1)

బి) ఏ ఉత్పత్తిదారుడైన లాభాలను గరిష్ఠం చేసుకొని ఉత్పత్తి వ్యయమును కనిష్ఠం చేసుకోవాలని అనుకొంటాడు.. ఉత్పత్తిదారుడి కోసం వ్యయము, రాబడి మరియు లాభాల భావనలు వివరించండి.

(పాఠం-8)

2) ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 40 - 60 పదాలలో సమాధానం ఇవ్వండి - 2 మార్కులు

ఎ) కొరత మరియు ఎంపిక ఒకదాని వెంట మరొకటి ఉంటాయి. ఎంపిక సమస్యకు ముఖ్యకారణము వనరుల కొరత. ఒక సరియైన ఉదాహరణ ద్వారా కొరత సమస్య మరియు ఎంపిక గూర్చి వివరించుము.

(పాఠం-5)

బి) మానవుల కోర్కెలను తృప్తి పరచుకొనడానికి వస్తు, సేవలు రెండు సమాన ప్రాముఖ్యం కలిగియున్నాయి. అదే విధముగా మన కోర్కెల వలనే వస్తు సేవలు కూడా విభిన్నత్వమును కలిగియున్నాయి. ఈ ప్రతిపాదన (Statment) ఆధారంగా వస్తు, సేవల లక్షణాలను వివరించును.

(పాఠం-3)

3) ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 40- 60 పదాలలో సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

ఎ) మన కోర్కెలు అపరిమితాలు మరియు కోర్కెలు తీర్చుకొనడానికి అవసరమైన వనరులు పరిమితాలు అని మన అందరికీ తెలుసు ఈప్రతిపాదన ప్రకారం భారతీయతత్వం ప్రకారం కోర్కెలు పరిమితం ఏ విధంగా చేసుకోవచ్చు వివరించుము. (పాఠం-2)

బి) ముడిపదార్థాలను లేదా ఉత్పత్తి కారకాలను వస్తువులుగా మార్చడమే ఉత్పత్తి అయితే ఉత్పత్తి ఫలమును ఏవిధముగా నిర్వచించవచ్చు ఏవైనా రెండు ఉత్పత్తి సాంకేతిక పద్ధతులను పేర్కొనుము.

(పాఠం-7)

4) ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 100 - 150 పదాలలో సమాధానం ఇవ్వండి.
4 మార్కులు

ఎ) మొత్తం ఉత్పత్తి, సగటు ఉత్పత్తి మరియు ఉపాంత ఉత్పత్తులు ఒకదానితో మరొకటి సంబంధమును కల్గి ఉన్నాయి. ఈ సంబంధమును ఒక సంఖ్యాత్మక ఉదాహరణ ద్వారా వివరించుము.

(పాఠం-7)

బి) ఆర్థిక వ్యవస్థలను అనేక విధాలుగా విభజించవచ్చు అందులో ఒక ఆధారం అభివృద్ధి ఆర్థికాభివృద్ధి ఆధారంగా ఆర్థిక వ్యవస్థల విభజనను సరియైన ఉదాహారణల ద్వారా వివరించుము.

(పాఠం-4)

5) ఈ క్రింది ప్రశ్నలలో ఒక్కదానికి 100- 150 పదాలలో సమాధానం ఇవ్వండి.
4 మార్కులు

ఎ) ఆర్థిక వ్యవస్థ మానవ నిర్మిత సంస్థ, దీనిని సమాజ అవసరాలను బట్టి నిర్మించారు. అదే విధంగా సమాజ అవసరాలను బట్టి నాశనం చేయగలరు. పరివర్తన చేయగలరు ఈ ప్రతిపాదనను బట్టి పెట్టుబడిదారీ, సామ్యవాద మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థల గూర్చి వివరించుము. భారతదేశం ఏ విధమైన ఆర్థిక వ్యవస్థ.

(పాఠం-4)

బి) స్వయం ప్రతిపత్తి సంస్థ మరియు ప్రభుత్వ కంపెనీల మధ్య తేడాలను వివరించుము.

(పాఠం-7)

6) ఈ క్రింద ఇవ్వబడిన ప్రాజెక్టుల నుంచి ఏదైనా ఒక ప్రాజెక్టును తయారు చేయుము.

6 మార్కులు

ఎ) లాభాలను తెల్సుకొనడానికి సాధారణముగా ఈ సూత్రమును ఉపయోగిస్తాము. లాభాలు = మొత్తం రాబడి - మొత్తం వ్యయం . మీరు ఒక ఉత్పత్తి దారుడి యొక్క నెలకు సంబంధించిన ఉత్పత్తిని సేకరించుము. వారి మొత్తం రాబడి మరియు ఉపాంత రాబడిని కూడి సేకరించుము. సగటు రాబడిని రూపాయలు 25 గా ప్రమేయం చేయుము. తర్వాత అతని నెలకు సంబంధించిన లాభాలను లెక్కించుము. మీ లెక్కింపును పట్టిక ద్వారా చూపుము.

(పాఠం-8)

బి) మీకు ఒక ఉత్పత్తిదారుడి యొక్క ఉత్పత్తి పట్టిక ఇవ్వబడినది. ఉత్పత్తిదారుడికి మీ సహాయం ద్వారా పట్టికను పూర్తిచేసుకొనే సహాయం చేయండి అంతేకాక ఉత్పత్తిని గరిష్ఠం చేసుకొనడానికి ఎంతమంది శ్రామికులను నియమించవచ్చో తెలపండి.

(పాఠం-7)

| శ్రామిక యూనిట్లు | మొత్తం ఉత్పత్తి | ఉపాంత ఉత్పత్తి | సగటు ఉత్పత్తి |
|---|---|---|---|
| 0 | 0 | | |
| 1 | 5 | | |
| 2 | 12 | | |
| 3 | 21 | | |
| 4 | 28 | | |
| 5 | 30 | | |
| 6 | 30 | | |
| 7 | 28 | | |

# వాణిజ్య శాస్త్రం
# (215)
# ట్యూటర్ మార్క్కడ్ అసైన్ మెంట్ (2021 - 22)

మార్కులు - 20

సూచన: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయవలెను. ఆయా ప్రశ్నలకు కేటాయించిన మార్కులు ప్రశ్నకు కుడివైపు ఇవ్వబడినాయి.

2) మీ పేరు, ఎన్ రోల్ మెంటు నెంబరు, AI పేరు మరియు సబ్జెక్టు పేరు, సమాధాన పత్రము మొదటి పేజీలో వ్రాయండి.

1. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40- 60 పదాలలో సమాధానం వ్రాయండి.

2 మార్కులు

ఎ. సరుకుల అమ్మకంలో, ప్రకటనల పాత్ర ముఖ్యమైంది - ఏవిధంగా?

బి. ఆర్థిక కార్యకలాపాల గురించి నీ కున్న అవగాహణ ఏమిటి?
ఏవైనా రెండు ఆర్థిక కార్యకలాపాలను తెలుపుము.

2. ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40- 60 పదాలలో సమాధానం వ్రాయండి.

2మార్కులు

ఎ. వ్యాపారంలో మంచి నియంత్రణకు, సొంత వ్యాపార సంస్థ ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించండి.

బి. ఉత్పత్రిగదారుడు, సహాకార సంఘాలు అనే భావనను ఉదాహరణలతో సహా వివరించండి.

3. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40- 60 పదాలలో సమాధానం వ్రాయండి.

2మార్కులు

ఎ. వ్యాపారంలో ఆదాయంకు సంబంధించిన ప్రమాదము (రిస్క్)
మరియు అనిశ్చితి ఇమిడి ఉంటాయి, వివరించండి.

బి. తక్కువ ఖర్చుతో పెద్దమొత్తంలో ఉత్పత్తికి, రవాణా సౌకర్యము ఏ విధంగా సహకరిస్తుంది ?

4. క్రింది వానిలో ఏదైనా ఒకదానికి 100 - 150 పదాలలో సమాధానం వ్రాయండి.

4 మార్కులు

ఎ.ఇతర వ్యాపార వ్యవస్థలతో పోల్చినప్పుడు, సహకార సంస్థలు భిన్నమైన వ్యాపార సంస్థలు, పై వాక్యానికి అనుగుణంగా, సహకారం సంస్థల యొక్క లక్షణాలను వివరించండి.

బి. బంధిత (Bonded) గిడ్డంగి మరియు సహకార గిడ్డంగుల మధ్య తేడాలను తెలపండి.

5. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100 - 150 పదాలలో సమాధానం వ్రాయండి.

4 మార్కులు

ఎ.వివిధ రకాలైన ఈ వాణిజ్యము (e-commerce) లను వివరించండి.

బి. అన్ని రకాల వ్యాపార వ్యవస్థలకు కొన్ని పరిమితులు ఉంటాయి. అందుకు సొంత వ్యాపార సంస్థ కూడా మినహాయింపు కాదు. సొంత వ్యాపార సంస్థలో ఉండే వివిధ పరిమితులను చర్చించండి.

6. క్రింద ఇచ్చి వాటిలో ఏదైనా ఒక ప్రాజెక్టును తయారు చేయండి.

6 మార్కులు

ఎ. మీ మిత్రుడు, తన మిత్రునితో సమర్ధవంతమైన సమాచార వ్యవస్థను నిర్మించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమర్ధవంతమైన సమాచార వ్యవస్థలో ఉండే అవరోధాల గురించి అతనికి వివరించండి. అదేవిధంగా, అట్టి అవరోధాలను అధిగమించడానికి మార్గదర్శనం చేయండి.

బి. అంకిత్ కు తేలికపాటి వస్తువుల వ్యాపారాన్ని నిర్వహించుటకు ఆసక్తి ఉంది. అతను దేశంలోని వివిధ ప్రాంతాలకు ఈ వస్తువులను సరఫరా చేయాలనుకుంటున్నాడు. ఇందుకు సరిపడు రవాణా వ్యవస్థను, అందులోని ప్రయోజనాలను మరియు పరిమితులను వివరిస్తూ సూచించండి.

# హోమ్ సైన్స్

# (216)

# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

గరిష్ఠ మార్కులు: 20

అన్ని ప్రశ్నలు తప్పనిసరి. ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కులు ప్రశ్నల పక్కన ఇవ్వబడతాయి.

1. కింది ప్రశ్నలలో దేనికైనా 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

(a) "హోమ్ సైన్స్" కళ మరియు విజ్ఞానం రెండూ, హోమ్ సైన్స్ అభ్యసించిన తరువాత రెండు కెరీర్ అవకాశాలను
సమర్థించండి మరియు చెప్పండి.

(b)ఇంటి అలంకరణలో చిన్న ఇల్లు విశాలంగా కనిపించుటకు హోమ్ సైన్స్ పరిజ్ఞానాన్ని మనం ఎలా ఉపయోగించగలమో

వివరిస్తూ నాలుగు ఉదాహరణలు ఇవ్వండి.

2.కింది ప్రశ్నలలో దేనికైనా 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

(a) సమతులాహారం యొక్క ప్రాముఖ్యతను తెల్పండి.

(b)ఆహార పరిశుభ్రత పాటించడానికి నాలుగు మార్గాలు తెల్పండి.

3.కింది ప్రశ్నలలో దేనికైనా 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి.

(a) సహజ మరియు మానవ నిర్మిత ఫైబర్స్ నుండి తయారైన రెండు ఉత్పత్తులను చర్చించండి మరియు రెండు కారణాలు చెప్పండి. బట్టలు ఉతకడానికి ముందు సార్టింగ్ (క్రమబద్ధీకరించడం) ఎందుకు చేయాలి.

(b) బూడిద బట్ట మరియు పూర్తయిన బట్ట మధ్య రెండు తేడాలు ఇవ్వండి మరియు టై మరియు డై పద్ధతి ద్వారా రంగురంగుల దుప్పట్టాలను తయారు చేయడానికి ఉపయోగించే మార్బ్లింగ్ మరియు ముడి వేయడం పద్ధతిని
వివరించండి.

4.కింది ప్రశ్నలలో దేనికైనా 100-150 పదాలలో సమాధానం ఇవ్వండి. 4 మార్కులు

(a) మీ ఆరుగురు సభ్యుల కుటుంబం, తాతలు, తల్లిదండ్రులు మరియు ఇద్దరు పిల్లలతో ఉన్నారు. రెండు వారాల పాటు
గోవా పర్యటనకు వెళ్లాలని అనుకున్నారు. వారి పర్యటన విజయవంతం కావడానికి వారికి ఈ విధంగా సహాయపడండి:

1.నిర్వహణ ప్రక్రియ యొక్క దశలను చూపించుట ద్వారా.
2.పర్యటనలో మీరు అనుసరించే సమయ ప్రణాళికను రూపొందించండం ద్వారా.

(b) మీరు ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చి అద్దె వసతి గృహంలో ఒంటరిగా నివసిస్తున్నారు.
ఈ క్రింది వాటిని మీ స్నేహితుడితో పంచుకోండి:
1. ఉమ్మడి కుటుంబంలో నివసించడం వలన కలిగే ప్రయోజనాలను మీ స్నేహితుడికి వివరించండి.
2. మీ ఆహార విక్రేతకు మీరు ఇచ్చే వారపు మెనుని మీ కోసం ప్లాన్ చేయండి.

5. కింది ప్రశ్నలలో దేనికైనా 100-150 పదాలలో సమాధానం ఇవ్వండి. 4 మార్కులు

(a) మీ తల్లి ఒక ప్రసిద్ధ సంస్థ నుండి “అమ్మకపు వ్యవధిలో” వాషింగ్ మెషీన్ను కొన్నారు. ఇందులో ఒక వారం తరువాత లోపం ఏర్పడింది.

1. వినియోగదారుగా (ఏదైనా రెండు) మీ హక్కులు ఏమిటో మీ తల్లికి చెప్పండి.
2. “అమ్మకపు వ్యవధిలో” ఉత్పత్తిని కొనడం వల్ల కలిగే ప్రతికూలత ఏమిటి.

(b) ఆరోగ్యం గురించి మాట్లాడటానికి గ్రామ-పంచాయతి వారు మిమ్మల్ని క్రింది పాయింట్లు అడిగారు.

1.ఆరోగ్యాన్ని నిర్వచించండి మరియు మంచి శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి రెండు లక్షణాలను ఇవ్వండి.

2. సంక్రమణ వ్యాధులను నివారించడానికి మీరు ఇంట్లో ఏ నాలుగు చర్యలు తీసుకుంటారు.

6.క్రింద ఇవ్వబడిన వాటిలో ఏదైనా ఒక ప్రాజెక్టు సిద్ధం చేయండి: 6 మార్కులు

(a) మీ పొరుగు ప్రాంతాన్ని సందర్శించండి మరియు ఈ క్రింది వివరాలను తెలుసుకోండి:

1. కోవిడ్ - 19 కి టీకా తీసుకున్న 60 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల వారిలో ఎంతమంది ఉన్నారు? ఇన్ఫెక్షన్ వ్యాధులకు టీకా ఎందుకు ముఖ్యము ?

2. కోవిడ్- 19 బారిన పడకుండా మీ కుటుంబం తమను తాము రక్షించుకోవడానికి ఏ విధమైన భద్రతా చర్యలు అనుసరించింది.

3. సంక్రమణ వ్యాధులు నివారించడానికి తీసుకోవలసిన భద్రతా చర్యల గురించి తెలియజేయడానికి ఒక పద్యం / పాట రాయండి.

(b) మీ పరిసరాల్లోని మీ తాతలు లేదా వృద్ధులతో మాట్లాడండి మరియు ఈ క్రింది సమాచారం సేకరించండి.

1.శీతలీకరణ లేకుండా కాలానుగుణ ఆహార పదార్థాలను ఎలా సంరక్షించారు.

2. వారి కాలంలో తక్కువ శబ్ద కాలుష్యం ఎందుకు ఉంది? ఆ పద్ధతులను ఇప్పుడు ఉపయోగించవచ్చా?

3. కౌమారదశలో ఉన్న బాలికలు వారి కాలంలో ఏ సవాళ్లను ఎదుర్కొన్నారు.

# సైకాలజీ

# (222)

# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

1.కింది ప్రశ్నలలో దేనికైనా 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

(a) కింది ప్రయోగంలో " వ్యక్తి యొక్క చేతివ్రాత" లో పెన్ యొక్క వివిధ బ్రాండ్ల ప్రభావాన్ని అధ్యయనం.

చేయడానికి, ఇండిపెండెంట్ వేరియబుల్ మరియు డిపెండెంట్ వేరియబుల్ గుర్తించండి. తగిన కారణాలతో మీ సమాధానాన్ని సమర్థించండి.

(b) మీ కాలక్రమానుసారం; మీరు ఉన్న జీవిత దశను గమనించండి మరియు దాని లక్షణాలు వివరించండి.

2.కింది ప్రశ్నలలో దేనికైనా 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

(a) మీ స్నేహితుడు ఒత్తిడికి గురవుతున్నాడు ఎందుకంటే ఆమె / అతను పరీక్షలలో బాగా స్కోర్ చేయలేకపోయారు.

పరిస్థితిని ఎదుర్కోవటానికి మీరు ఎలా ఆమెకు / అతనికి సహాయం చేస్తారో తెల్పండి.

(b) మీ పరిసరాలలో ఎవరైనా అతని / ఆమె ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి గమనించండి. అతని / ఆమె కమ్యూనికేషన్ యొక్క నాలుగు సూచికల ఆధారంగా ఒక పరిశీలన నివేదిక వ్రాయండి.

3. కింది ప్రశ్నలలో దేనికైనా 40-60 పదాలలో సమాధానం ఇవ్వండి. 4 మార్కులు

(a) పర్యావరణ ఒత్తిడిని తగ్గించడంలో మీరు ఎలా సహకరించగలరు? ఏదైనా నాలుగు మార్గాలు పేర్కొనండి.

(b) మీ కాలక్రమానుసారం ± 3 ను జోడించడం ద్వారా మీరు మీ మానసిక వయస్సు (MA) పొందుతారని అనుకోండి. గణాంకాల ఆధారంగా, రెండు సందర్భాల్లో మీ ఇంటెలిజెన్స్ కోషియంట్ (ఐక్యూ)ను లెక్కించండి.

4.కింది ప్రశ్నలలో దేనికైనా 100-150 పదాలలో సమాధానం ఇవ్వండి. 4 మార్కులు

(a) మీరు దుకాణానికి చేరే సమయం వరకు గృహ వస్తువుల జాబితాను గుర్తుంచుకోవాలి. జాబితాను బాగా

గుర్తుంచుకోవడానికి ఉపయోగించే కనీసం నాలుగు వ్యూహాలను ప్రస్తావించండి. మర్చిపోయే కారణాలు కూడా వివరించండి.

(b) మాస్లో యొక్క అవసరాల శ్రేణి యొక్క వెలుగులో, మీ రోల్ మోడల్ లేదా మీ ప్రాంతంలోని ఇతర ప్ర సిద్ధ

వ్యక్తి యొక్క ఏదైనా అవసరాలను విశ్లేషించండి.

5.కింది ప్రశ్నలలో దేనికైనా 100-150 పదాలలో సమాధానం ఇవ్వండి.

(a) సంతోషంగా ఉన్న వ్యక్తి యొక్క కనీసం ఆరు లక్షణాలను వివరించండి.

(b) మీ ప్రాంతంలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఎదుర్కొనే ఏవైనా నాలుగు సమస్యలను గుర్తించి వివరించండి. ఈ సమస్యలను పరిష్కరించడానికి కొన్ని చర్యలను కూడా సూచించండి.

6. క్రింద ఇవ్వబడిన వాటిలో ఏదైనా ఒక ప్రాజెక్టు సిద్ధం చేయండి: 6 మార్కులు

(a) మీ ప్రాంతంలో ఏదైనా మూడు రకాల కాలుష్యాన్ని గుర్తించండి. కాలుష్యం నివారణకు 'గవర్నమెంట్, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (RWA) మరియు మీరు తీసుకున్న కనీసం మూడు చర్యలను వివరించండి.

(b) 'ఆధునిక విద్య' 'జీవన్ విజ్ఞన్'కు భిన్నంగా ఎలా ఉంటుందో వ్యాఖ్యానించండి. ప్రాక్టీస్ చేయండి ప్రేక్ష ధ్యానా "15 రోజులు,' విపస్సానా 'మరో 15 రోజులు ఉండి, రెండూ ఎలా ఉంటాయనే దానిపై ఒక నివేదిక తయారు

చేయండి. మనస్సును నియంత్రించడంలో మరియు క్రమశిక్షణలో అవి ఎలా ఉపయోగపడతాయి / సహాయపడతాయి.

# భారతీయ సంస్కృతి మరియు వారసత్వం
# (223)
# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

మార్కులుః 20

సూచన:
(i) అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి. ప్రతి ప్రశ్న చివరి దానికి సంబంధించిన మార్కులు ఇవ్వబడ్డాయి.
(ii) మీ పేరు, ఎన్ రోల్ మెంట్ నెంబరు రాయండి. జవాబు పత్రము మొదటిపేజీలో మీ పేరు, AI పేరు సబ్జెక్టు కూడా రాయం

1. క్రింది ప్రశ్నలతో ఏదైనా ఒక దానికి 40- 60 పదాలలో జవాబు రాయండి.

2 మార్కులు

(a) సంస్కృతి మరియు నాగరితకలకు గల ఏవైనా రెండు సమానతలను రాయండి.
(b) భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికత యొక్క ప్రాముఖ్యానికి గల రెండు లక్షణాలను గుర్తించండి.

2. దిగువనీయబడిన ఏదైనా ఒక దానికి జవాబు 40-60 పదాలలో రాయండి.

2 మార్కులు

(a) నాగర మరియు ద్రవిడ మందిర నిర్మాణ కళలలో గల ఏవైనా రెండు భేదాలను తెల్పండి.
(b) ఇస్లాం మతం యొక్క నాలుగు మూల సిద్ధాంతాలను తెలపండి.

3. దిగువనీయబడిన వాటిలో ఏదైనా ఒకదానికి 40-60 పదాలలో జవాబివ్వండి.

2 మార్కులు

(a) మన సంస్కృతి యొక్క అభౌతిక (పదార్ధం కాని) లక్షణాలను విశ్లేషించండి.
(b) “నాగరితలో మార్పురాదు కాని సంస్కృతిలో మార్పు వస్తుంటుంది”. అనే విషయాన్ని ఉదాహరణ సహితంగా వివరించండి.

4. దిగువనీయబడిన వాటిలో ఏదైనా ఒక దానికి జవాబు 100- 150 పదాలలో రాయండి.

4 మార్కులు

(a) సూఫీ ఆందోళన మరియు భర్తి ఆందోళన అనేవి ఒకే నాణెము యొక్క రెండు పార్శ్వాలు. ఈ విషయాన్ని తర్కసహితంగా వివరించండి.

(b) మీ తాత ముత్తాతల ద్వారా వారసత్వంగా వచ్చి మీరు అనుభవిస్తున్న ఏవైనా రెండు సాంస్కృతిక జీవన పద్ధతులను వివరించండి.

5. క్రింది వాటిలో ఒకదానికి జవాబు 100- 150 పదాలలో వివరించండి.

4 మార్కులు

(a) "ఆర్యుల దైనందిన జీవనంలో ఇనుము ఉపయోగం వల్ల గుణాత్మకమైన మార్పులు వచ్చాయి". విశ్లేషించండి.

(b) ప్రాచీన భారతదేశంలో జైనమతము మరియు బౌద్ధమతము అనే రెండు ముఖ్యమైన మతములు ఉద్భవించి భారతీయుల జీవన విధానాన్ని, సంస్కృతులను ప్రభావితం చేశాయి. విశ్లేషించండి.

6. దిగువనీయబడిన ప్రాజెక్టులలో ఏదైనా ఒక దానిని పూర్తి చేయండి.

6 మార్కులు

(a) మన దేశంలో మధ్యకాలంలో పార్సీ మతం (జోరాష్ట్రియన్ మతం), సిక్కు మతం, అనే రెండు మతపరమైన నూతన విశ్వాసాలు ఉద్భవించాయి. ఈమతాలు మన సమాజాన్ని ప్రభావితం చేశాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా నాలుగు బోధనలను ప్రతి మతం నుంచి తెల్పుతూ, ఆయా మతాల పుట్టుక గురించి తెల్పుతూ వివరించండి.

(b) మీ ప్రాంతంలో పనిచేస్తున్న సామాజిక సంస్థల సూచీని తయారు చేయండి. వాటి ముఖ్య ఉద్దేశ్యాలు, పనులను తెల్పుతూ దిగువనీయబడిన పట్టికలో వవరించండి. వాటిలో మీకు నచ్చిన సామాజిక సంస్థ ఏది? దానిలో చేరాలనుకుంటున్నారా? ఎందుకో వివరించండి.

| క్రమ సంఖ్య | సామాజిక సంస్థ పేరు | ముఖ్య ఉద్దేశ్యాలు | పనులు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

# గణక శాస్త్రం
# (224)
# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

మార్కులు - 20

సూచన: i) అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయవలెను. ఆయా ప్రశ్నలకు కేటాయించిన మార్కులు ప్రశ్నకు కుడివైపు ఇవ్వబడినాయి.
ii) మీ పేరు, ఎన్ రోల్ మెంటు నెంబరు, AI పేరు మరియు సబ్జెక్టు పేరు, సమాధాన పత్రము మొదటి పేజీలో వ్రాయండి.

1. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40- 60 పదాలలో సమాధానం వ్రాయండి .

2 మార్కులు

ఎ. ఔత్సాహిక పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు అకౌంటింగ్ సమాచారం ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించండి.
బి. “బహిర్గత అప్పులు” పై నీ అవగాహణ ఏమిటి? బహిర్గత అప్పులకు ఏవైనా రెండు ఉదాహరణలు ఇవ్వండి.

2. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40- 60 పదాలలో సమాధానం వ్రాయండి.

2 మార్కులు

ఎ. ద్వంద కారక భావనను ఉదాహరణతో సహా వివరించండి.
బి. ఆర్థిక అకౌంటింగ్, ఆర్థికేతర సమాచారాన్ని పట్టించుకోదు - వివరించండి.

3. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 40- 60 పదాలలో సమాధానం వ్రాయండి.

2 మార్కులు

ఎ. చూడగలిగి, తాకగలిగిన మరియు చూడలేని, తాకలేని ఆస్తుల గురించి క్లుప్తంగా వివరించండి.
బి. క్రింది వాటికి అకౌంటింగ్ సమీకరణను వ్రాయండి
i) మూలధనం ii) ఆస్తులు

4. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100- 150 పదాలలో సమాధానం వ్రాయండి.

4 మార్కులు

ఎ. మీ స్నేహితుడు చిట్టా పుస్తకము తయారు చేయాలనుకుంటున్నాడు. అతనికి ఒక మంచి స్నేహితుడుగా, చిట్టా పద్దులు వ్రాసే విధానాన్ని వివరింపుము.

బి. “సంప్రదాయ వాదాన్ని ఆచరించడం” యొక్క అర్థాన్ని మరియు ప్రాముఖ్యతను వివరించండి.

5. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100 -1 50 పదాలలో సమాధానం వ్రాయండి.
4 మార్కులు

ఎ. ఈ క్రింది వాటి ఆధారంగా “అకౌంటింగ్ సమీకరణను” తయారు చేయండి.

i) అంకిత రూ. 18000 నగదుతో వ్యాపారాన్ని ప్రారంభించెను.

ii) అతను రూ. 20000 విలువైన ఫర్నీచర్ ను నగదుకు కొనుగోలు చేసాడు.

iii) అతను రూ. 25000ల విలువైన సరుకులను అరువుపై కొనుగోలు చేశాడు.

iv) అతను రూ. 18000 విలువైన సరుకులను, రూ. 40,000లకు నగదుపై అమ్మాడు.

బి. వివిధ రకాలైన ఖాతాల యొక్క సంప్రదాయ వర్గీకరణను వివరించండి.

6. క్రింద ఇచ్చిన దానిలో ఏదైనా ఒక ప్రాజెక్టును తయారు చేయండి.
6 మార్కులు

ఎ. క్రింది వ్యవహారాలపై, మెస్సర్స్ జి.కె. కంప్యూటర్స్, సౌత్ ఎక్స్, న్యూఢిల్లీ వారి మూల వోచర్ల నుండి క్రెడిట్ వోచర్లను తయారు చేయండి.

2020, ఏప్రిల్ 4. నగదు మెమో నం.10 ప్రకారం పెన్ డ్రైవ్ ల అమ్మకం రూ. (55,000)

2020, ఏప్రిల్ 15. నగదు మెమో నం.39 ప్రకారం పాత కంప్యూటర్ మానిటర్ నగదుకు అమ్మకం రూ. 19,000

2020, ఏప్రిల్ 30. చెక్కు నం. 500417 ప్రకారం, ఆఫీసు అవసరానికి బ్యాంకు నుంచి తీసిన నగదు రూ. 15,000.

బి. మీకు దగ్గరలో ఉన్న దుకాణాన్ని సందర్శించి మీరు గమనించిన పది వ్యాపార వ్యవహారాలను, చిట్టా పద్దుల రూపంలో ఒక పేపరుపై నమోదు చేయండి.

# చిత్రకళ
# (225)
# ట్యూటర్ మార్క్‌డ్ అసైన్ మెంట్ (2021 - 22)

సమయం: 2 గంటలు గరిష్ఠ మార్కులుః 20

సూచనలు:

1. అన్ని ప్రశ్నలకు తప్పనిసరిగా సమాధానాలివ్వండి. ప్రతిప్రశ్నకు కేటాయించిన మార్కులు ప్రశ్నప్రక్కన ఇవ్వబడినవి.
2. జవాబుపత్రం ముందుపేజీలో మీ పేరు, క్రమసంఖ్య, అధ్యయన కేంద్ర పేరు, విషయాన్ని స్పష్టంగా వ్రాయండి.

I. క్రింది వానిలో ఏదైనా ఒక్క ప్రశ్నకు దాదాపు 40 నుంచి 60 పదాలలో కూడిన సమాధానాలను వ్రాయండి.

ఎ. అమృతషేర్గిల్ రూపొందించిన ప్రముఖ 'బ్రహ్మచారీసు' చిత్రాన్ని అధ్యయనం చేస్తూ కూర్చొండిన నలుగురి చిత్రాల అమరికను, అందరి వినియోగిత వర్ణ సమ్మేళనాలను విపులీకరించిండి.

(80వ పాఠ్యాంశం చూడండి)

(లేదా)

2. అగస్టేరోడిన్ రూపొందించిన ఏదైనా ఒక కళాఖండాన్ని ఎన్నుకొని అందలి సందేశాన్ని వివరించండి?

(6వ పాఠ్యాంశంలో చూడండి)

II. క్రింది వానిలో ఏదైనా ఒక్క ప్రశ్నకు 40 నుంచి 60 పదాలలో సమాధానాలు వ్రాయండి.

(2 మార్కులు)

ఎ. అజంతా చిత్రాలలోని బ్లాక్ ప్రెన్సెస్ లేదా నల్లరాజకుమారి చిత్రాన్ని అధ్యయనం చేస్తూ మీ కివ్వబడిన మూల్యాంకనపుస్తకంలోని వివిధ మానవ ముఖచిత్రాలతో పోల్చుచూ నల్లరాజకుమారి యొక్క ముఖ లక్షణాలను వ్రాయండి

(1వ పాఠ్యాంశం చూడండి)

బి. డేగాస్ చిత్రకళలోని ప్రధానాంశాలను వివరించండి.

(6వ పాఠ్యాంశం చూడండి)

III) క్రింది వాని నుంచి ఏదైనా ఒక్క ప్రశ్నకు 40 నుంచి 60 పదాలలో సమాధానాలు వ్రాయండి.

ఎ కోలం చిత్రకళలో ఉపయోగించే చిహ్నలను లేదా గుర్తులను వ్రాస్తూ దానిని ఎలా రూపొందిస్తారో. వివరించండి.

(3వ పాఠ్యాంశం చూడండి)

బి. రెంబ్రా సృష్టించిన 'దినైట్ వాచ్' చిత్రంలో కూర్చుండిన భంగిమలోని అవయవ నిర్మాణాన్ని ప్రశంసిస్తూ సమాధానాలు వ్రాయండి.

(5వ పాఠ్యాంశం చూడండి)

IV. క్రింది వానిలో ఏదైనా ఒక్క ప్రశ్నకు 100 నుంచి 150 పదాలలో సమాధానాలు వ్రాయండి.

4 మార్కులు

ఎ. కుడ్యచిత్రం అనగానేము? ఫ్రెస్కోబ్యూన్ సాంకేతికతతో హిందీభావన్ నందు రూపొందించిన కుడ్యచిత్రాలను వివరించండి?

(9వ పాఠ్యాంశం చూడండి)

బి. ప్రసిద్ధ చిత్రకారుడు మోనె నిర్మించిన వాటర్ లిల్లీస్ గురించి అయిదు నుంచి ఆరు వ్యాక్యా లతో సమాధానాలు వ్రాయండి. (6వ పాఠ్యాంశం చూడండి)

V. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు 100 నుంచి 150 పదాలలో సమాధానాలు వ్రాయండి.

(4 మార్కులు)

ఎ. ఒరిస్సాలోని పూరి తూర్పుతీరప్రాంతంలో గంగవంశానికి చెందిన మొదటి నరసింహదేవుడు నిర్మించిన కట్టడాన్ని అందరి కళా ప్రశంసనీయతను వివరించండి.

(2వ పాఠ్యాంశం చూడండి)

6. క్రింద సూచించబడిన అంశాలతో ఏదైనా ఒక ప్రాజెక్టు (Project)ను రూపొందించండి.

(6 మార్కులు)

ఎ. ఏక పరిమాణంలోగల చతురస్రాకారపు పెట్టె. గుండ్రటి బంతి మరియు స్థూపాకారపు వస్తువులను సేకరించి వాటి ఆకృతులను తెల్లటిపత్రం లేదా కాగితంపై పెన్సిల్ తో గీయండి. పిమ్మట మీకివ్వబడిన పాఠ్యాంశంలోని పికాసో రూపొందించిన స్థూలతావాదం (క్యూబిజం) చిత్రాల నుంచి ప్రేరేపితులై ఇవ్వబడిన వస్తువులలో ఎ4 పరిమాణంగల పత్రంపై స్థూలవాద చిత్రాన్ని రూపొందించండి.

(7వ పాఠ్యాంశం చూడండి)

బి. మీ ఇంటిలోగల టేబుల్, పెన్సిల్, ఫ్లవర్ వాజ్, పెన్సిల్ల పెట్టె మరియు పుస్తకాలను గీయండి. వాటిని 1/2 ఇంపీరియల్ కార్ట్రేజ్ కాగితంపై కాంపొజిషన్ (కూర్పు)గా ఏర్పాటు చేసి వాటిముందు గల మౌళికాంశాలైన సమతుల్యత (బ్యాలెన్స్) అనుసంధానత (హార్మోని) మరియు లయ బద్ధత (రిథమ్)లను వాయి సాపేక్షితను వివరించండి. వ్రాయండి.

(4వ పాఠ్యాంశం చూడండి)

# డేటా ఎంట్రీ ఆపరేషన్స్

# (229)

# ట్యూటర్ మార్క్డ్ అసైన్ మెంట్ (2021 - 22)

మొత్తం మార్కులు 20

గమనిక:

(i) అన్ని ప్రశ్నలకు తప్పనిసరిగా సమాధానం వ్రాయండి.

(ii) మీ పేరు, నమోదు సంఖ్య, AI పేరు మరియు సబ్జెక్టును జవాబు పత్రం యొక్క మొదటి పేజీలో రాయండి.

1. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి. 2 మార్కులు

ఎ. కంప్యూటర్ భాష మరియు దాని వర్గీకరణపై ఒక గమనిక రాయండి.

(పాఠం-1 చూడండి)

బి. కంప్యూటర్ నుంచి ఫైల్ లేదా ఫోల్డర్ ను తొలగించడానికి దశలను రాయండి.

(పాఠం-2 చూడండి)

2. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

ఎ. వర్డ్ ప్రోగ్రామ్ లో రూలర్ యొక్క ఏవైన రెండు ఉపయోగాలను వ్రాయండి.

(పాఠం-3 చూడండి)

బి. ఈక్రింది వాటిని వివరించిండి.

(పాఠం-2 చూడండి)

(i) రిసైకిల్ బిన్

(ii) ఒక ప్రోగ్రామ్ నుంచి నిష్క్రమించడం / క్విట్టింగ్ ప్రోగ్రామ్.

3. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. 2 మార్కులు

ఎ. నిర్వహించు (i) వర్క్ షీట్ నావిగేట్ చేయండి.. నావిగేటింగ్ వర్క్ షీట్

(ii) సెల్స్ మరియు రోస్ ని చొప్పించండి

(పాఠం-6 చూడండి)

బి. ఈ క్రింది వాటిని ఎంచుకోవడానికి సత్వరమార్గాలు (Shortcuts) ఏమిటి.

(పాఠం-4 చూడండి)

(i) మొత్తం పదం

(ii) మొత్తం పేరా

(iii) వచనాన్ని కత్తిరించడం

(iv) పత్రాన్ని ముద్రించడం

4. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. 4 మార్కులు

ఎ. వర్క్ బుక్ కోసం పాస్ వర్డ్ సెంట్ చేయడానికి దశలను వ్రాయండి.

(పాఠం-6 చూడండి)

బి. చార్ట్ యొక్క ఏవైనా ఐదు భాగాలను క్లుప్తంగా వివరించండి.

(పాఠం-8 చూడండి)

5. క్రింది వాటిలో ఏదైనా ఒక దానికి సమాధానం ఇవ్వండి. 4 మార్కులు

ఎ. స్లైడ్ లలో చిత్ర బుల్లెట్ లను ఎలా చొప్పించాలి.. చేర్చాలి.

(పాఠం-9 చూడండి)

బి. ఏబిసి స్కూల్ ఇంటర్ స్కూల్ పోటీని నిర్వహిస్తోంది. పాఠశాల విద్యార్థుల కమిటీ దాని కోసం కర పత్రాన్ని రూపొందించాలి బ్యానర్ పదాలను జోడించడానికి కింది ఎంపికతో విద్యార్థులకు సహాయం చేయండి.

(పాఠం-4 చూడండి)

(i) డెస్క్ టాప్ లో స్పోర్ట్స్ డే పేరుతో పత్రాన్ని సేవ్ చేయండి.

(ii) పత్రానికి పేజీ సరిహద్దును (Borders) జోడించండి.

(iii) పేజీ యొక్క నేపథ్యానికి (Background) రంగుని జోడించండి

(iv) మార్జిన్ లను 4కి సెట్ చేయండి.

(v) అందంగా ఉండటానికి ఇంర్నెట్ నుంచి ముద్రించదగిన చిత్రాలను జోడించండి.

6. క్రింద ఇవ్వబడిన ప్రాజెక్టులలో ఏదైన ఒక ప్రాజెక్టును సిద్ధం చేయండి. 6 మార్కులు

ఎ. ఎక్సెల్ షీట్ సృష్టించండి మరియు క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

(పాఠం-8 చూడండి)

| ABC Grocery Shop | | | | |
|---|---|---|---|---|
| ఏబిసి కిరాణా దుకాణం | | | | |
| క్రమ సంఖ్య | అంశం | పరిమాణం | రేటు/ధర | మొత్తం |
| 1. | సబ్బు | 23 | 10 | |
| 2. | డిటర్జెంట్ | 24 | 45 | |
| 3. | టూత్ పేస్ట్ | 8 | 12 | |
| 4. | డెటోల్ | 12 | 10 | |
| 5. | వెన్న | 12 | 14 | |
| 6. | రిఫైన్డ్ | 16 | 10 | |

(i) పై షీట్ ను సృష్టించండి మరియు ఫైల్ ను సేవ్ చేయండి.

(ii) పరిమాణం రేటు మొత్తం, మొత్తాన్ని లెక్కించడానికి సెల్ E3 లో సూత్రాన్ని వ్రాయండి.

(iii) గరిష్ట పరిమాణాన్ని ముద్రించడానికి సెల్ C3 లో సూత్రాన్ని వ్రాయండి.

(iv) Y అక్షం (axis) మీద అంశంతో రేటు యొక్క బార్ చార్టును సృష్టించడానికి దశలను వ్రాయండి.

బి) ఆపరేటింగ్ సిస్టమ్ లో పవర్ పాయింట్ ప్రదర్శనను సృష్టించడానికి దశలను వ్రాయండి. ఇది క్రింది వాటిని (ఒక్కొక్క స్లైడ్) కలిగి ఉండాలి.

(పాఠం-9 చూడండి)

(i) ఆపరేటింగ్ సిస్టమ్ అంటే ఏమిటి? దాని కోసం చిత్రాన్ని జోడించండి.

(ii) ఆపరేటింగ్ సిస్టమ్ యొక్క రకాలు

(iii) కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్

(iv) మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్